ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 17.09.2024 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు ఒడిశా ప్రభుత్వ సుభద్ర పథకాన్ని భువనేశ్వర్ లో ప్రారంభిస్తారు.
2. కొత్త ఢిల్లీలో ఈరోజు COP9 బ్యూరో రెండవ సమావేశం, యూనెస్కో ICDS కింద నిధి ఆమోద కమిటి మూడో సమావేశం జరుగుతాయి.
3. పశ్చిమ బెంగాల్ లో నిరసన ప్రదర్శనలు జరుపుతున్న జూనియర్ డాక్టర్లు పెట్టిన 4 డిమాండ్లలో మూడింటిని ఒప్పుకున్నట్లు ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తెలిపారు.
4. ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లభించిన కానుకల ఈ-వేలం ఈరోజు ప్రారంభమవుతుంది. ఆసక్తి గలవారు WWW.PMMEMENTOS.GOV.IN ను సందర్శించి నమోదు చేసుకోవచ్చు.

**PM - ODISHA VISIT :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు ఒడిశా ప్రభుత్వ సుభద్ర పథకాన్ని భువనేశ్వర్ లో ప్రారంభిస్తారు. రాష్ట్రంలో కోటిమందికి పైగా మహిళలకు మద్దతు అందించేందుకు ఉద్దేశించిన ఈ పథకం రాష్ట్రంలో అతిపెద్ద మహిళా పథకంగా పేరుగాంచింది. 21 నుంచి 60 ఏళ్ల మధ్య అర్హులైన లబ్ధిదారులకు వచ్చే 5 ఏళ్లలో 50 వేల రూపాయల చొప్పున అందిస్తారు. ఆధార్ అనుసంధానంతో ప్రత్యక్ష బదిలీ బ్యాంకు ఖాతా ద్వారా లబ్ధిదారులకు ఏడాదికి 10 వేల రూపాయల చొప్పున రెండు విడతల్లో అందజేస్తారు. ఈ కార్యక్రమం ప్రారంభోత్సవంలో ప్రధానమంత్రి 10 లక్షల మంది మహిళ లబ్ధిదారులకు తొలి నిధి బదిలీని ప్రారంభిస్తారు. అలాగే ప్రధానమంత్రి 28 వందల కోట్ల రూపాయల విలువైన రైల్వే ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు. ఈ ప్రాజెక్టులు ఒడిశాలో రైల్వే మౌలిక సదుపాయాలను పెంపొందించి ఆ ప్రాంతంలో వృద్ధిన, అనుసంధానాన్ని మెరుగుపరుస్తాయి. వెయ్యి కోట్ల రూపాయల విలువైన జాతీయ రహదారి ప్రాజెక్టులకు కూడా నరేంద్రమోదీ శంకుస్థాపనలు చేస్తారు. ప్రధానమంత్రి పట్టణ ఆవాస్ యోజన లబ్ధిదారులతో నరేంద్రమోదీ ముచ్చటిస్తారు. ఈ సందర్భంగా ఒడిశా ప్రభుత్వం భువనేశ్వర్ నగర పాలక సంస్థ పరిధిలో పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటించింది. **NSD**

**INDIA - COP9 BUREAU :** కొత్త ఢిల్లీలో ఈరోజు COP9 బ్యూరో రెండవ సమావేశం, యూనెస్కో అంతర్జాతీయ క్రీడల్లో డోపింగ్ వ్యతిరేక తీర్మానం ICDS కింద ఉన్న నిధి ఆమోద కమిటి మూడో సమావేశం జరుగుతాయి. COP9 బ్యూరో ఉపాధ్యక్ష స్థానంలో ఉన్న మన దేశం రెండు రోజుల పాటు జరిగే ఈ ఉన్నతాస్థాయి సమావేశాన్ని నిర్వహిస్తుంది. ఈ సమావేశంలో ప్రపంచ వ్యాప్తంగా కీలక నిర్ణయాధికారులు, ప్రముఖులు పాల్గొంటారు. క్రీడల్లో ఉత్ప్రేరకాల నివారణకు సంబంధించి క్రీడలను నిస్పాక్షతపాతంగా, న్యాయబద్ధంగా నిర్వహించేందుకు, ప్రపంచ వ్యాప్తంగా క్రీడల్లో సమగ్రత సిద్ధాంతాన్ని పాటించేందుకు సంబంధించిన కీలక అంశాలపై ఈ సమావేశంలో వివిధ దేశాల, అంతర్జాతీయ సంస్థలు చర్చిస్తారని కేంద్రయోజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. **NSD**

**NAVAL COMMANDER CONFERENCE :** 2024 నౌకదళ కమాండర్ల రెండో విడత మహాసభ ఈరోజు కొత్తఢిల్లీలో ప్రారంభమవుతుంది. ఈ ద్వైవార్షిక సర్వోన్నత మహాసభలో వ్యూహాత్మకమైన, ఆపరేషనల్ పరమైన, నావల్ కమాండర్ల మధ్య పరిపాలన సంబంధమైన అంశాలపై ప్రముఖంగా చర్చలు జరుపుతారు. నాలుగు రోజుల పాటు జరిగే ఈ మహాసభ తొలిరోజున నౌకదళ ప్రధానధికారి ప్రారంభ ఉపన్యాసం చేస్తారని రక్షణ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. గత ఆరు నెలల్లో భారత నౌకదళం చేపట్టిన భారీ కార్యక్రమాలు, మౌలిక సదుపాయాలు, శిక్షణ, పరిపాలన కార్యక్రమాలు, చర్యలను ఆయన సమీక్షిస్తారని రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ మహాసభలో రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ గురువారం నాడు నావల్ కమాండర్లను ఉద్దేశించి ప్రసంగిస్తారు. **NSD**

**J&K-AMIT SHAH :** జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని పునరుజ్జీవింపజేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, అక్కడ అది మళ్లీ ఏనాటికీ ఎదగని అధహపాతాళానికి అణచివేస్తామని - బీజేపీ సీనియర్ నేత, హోంమంత్రి అమిత్ షా అన్నారు. కిష్త్వార్‌లోని పాద్దర్ - నాగ్ సేని లో మాజీ మంత్రి సునీల్ శర్మకు మద్దతుగా ఎన్నికల ర్యాలీని ఉద్దేశించి అమిత్ షా మాట్లాడుతూ - నేషనల్ కాన్ఫరెన్స్ , కాంగ్రెస్ మేనిఫెస్టోల్లో - ఉగ్రవాదులను విడుదల చేయడం గురించి మాట్లాడుతు న్నారని అంటే ఉగ్రవాదాన్ని పునరుద్ధరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. నేషనల్ కాన్ఫరెన్స్- కాంగ్రెస్ కూటమి జమ్ము కాశ్మీర్ లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేదని షా స్పష్టం చేశారు. తాము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే ఆర్టికల్ 370ని పునరుద్ధరిస్తామని ఎన్‌సీ-కాంగ్రెస్ నేతలు చెబుతున్నారని.. పహారీలు , గుజ్జర్లు తదితరుల నుంచి రిజర్వేషన్లు లాక్కుంటారని, బీజేపీ ఇచ్చిన రిజర్వేషన్లను లాక్కుంటారని ఆయన ఆరోపించారు. పక్షం రోజుల

వ్యవధిలో జమ్మూలో అమిత్ షా పర్యటించడం ఇది రెండవసారి. రేపు మొదటి దశలో పోలింగ్ జరగనున్న కిష్త్వార్, దోడా, రాంబన్ లోని 8 అసెంబ్లీ స్థానాలతో సహా 24 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నిన్న ప్రచారం ముగిసింది. **NSD**

**VANDE BHARAT :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిన్న సాయంత్రం జెండా ఊపి ప్రారంభించిన వందే భారత్ రైలుకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ , కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి సికింద్రాబాద్ స్టేషన్లో స్వాగతం పలికారు. అర్ధరాత్రి దాటిన తర్వాత జరిగిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో గవర్నర్ మాట్లాడుతూ, మహారాష్ట్ర -తెలంగాణను కలుపే మొదటి వందే భారత్ రైలు ప్రారంభం రెండు రాష్ట్రాల మధ్య ప్రయాణీకులకు వేగంగా, సౌకర్యవంతమైన సేవలందించే సదుపాయాలను మెరుగు పరుస్తుందని అన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన రెడ్డి మాట్లాడుతూ , ఢిల్లీ తర్వాత ఎక్కువ వందే భార త్ రైళ్లు తెలంగాణకే మంజూరయ్యాయని పేర్కొన్నారు. తెలంగాణ-మహారాష్ట్ర ప్రజల మధ్య విద్య , వ్యాపార, పర్యాటక సంబంధాలు ఎక్కువగా ఉండటంతో ఈ రైలుతో, రెండు రాష్ట్రాల మధ్య సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని మంత్రి అభిప్రాయ పడ్డారు. రాష్ట్ర రహదారులు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డి , దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ కుమార్ జైన్, తదితరులు పాల్గొన్నారు. **MSL**

**INDIA WATER WEEK :** 8వ ఇండియా వాటర్ వీక్ -2024ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు కొత్తఢిల్లీలో ప్రారంభిస్తారు. నాలుగు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో 40 దేశాల నుంచి రెండు వందల మంది ప్రతినిధులతో సహా దాదాపు నాలుగు వేల మంది పాల్గొంటారు. వందకు పైగా ఎగ్జిబిటర్లు , స్టార్టప్‌లు ఎగ్జిబిషన్ల సందర్భంగా - నీటి రంగంలో తమ పథకాలను ప్రదర్శిస్తాయి. న్యూఢిల్లీలో నిన్న జరిగిన ప్రారంభోత్సవ సదస్సులో ప్రసంగిస్తూ - జలశక్తి మంత్రిత్వ శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ .. మంచి నీటి నిర్వహణ దేశ ఆర్థిక వృద్ధిని వేగవంతం చేస్తుందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న నీటి వనరుల రంగంలో ప్రపంచ స్థాయి పరిశోధకులు, నిపుణులు, ఆవిష్కర్తలు, భాగస్వాముల నుండి ఆలోచనలు, అభిప్రాయాలను సేకరించేందుకు ఈ కార్యక్రమం అంతర్జాతీయ వేదికగా ఉపయోగపడుతుందని దేబశ్రీ ముఖర్జీ ఈ సందర్భంగా తెలియజేశారు. **NSD**

**WB - DOCTORS PROTEST :** పశ్చిమ బెంగాల్ లో నిరసన ప్రదర్శనలు జరుపుతున్న జూనియర్ డాక్టర్లు పెట్టిన 4 డిమాండ్లలో మూడింటిని ఒప్పుకున్నట్లు ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తెలిపారు. కాళిఘాట్ లో నిన్న తన నివాసంలో ఆమె జూనియర్ డాక్టర్లతో సమావేశం జరిపారు. ఈ సమావేశంలో జూనియర్ డాక్టర్ల

డిమాండ్ మేరకు కోల్ కత్తా పోలీస్ కమిషనర్ వినీత్ గోయాల్ ను తొలగిస్తారు. పోలీస్ దళంలో మార్పులను ఈ మధ్యాహ్నం ఒక నోటిఫికేషన్ ద్వారా తీసుకురానున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు. వైద్యవిద్య డైరెక్టర్ ను, వైద్యసేవల డైరెక్టర్ ను కూడా తొలగిస్తారు. మరొక డిమాండ్ న్యాయస్థానం పరిశీలనలో ఉందని తెలిపారు. విధుల్లో చేరాలని జూనియర్ డాక్టర్లకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఆర్జీకర్ ఆస్పత్రిలో ఒక జూనియర్ డాక్టర్ అత్యాచారం, హత్యకు నిరసనగా జూనియర్ డాక్టర్లు నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. **NSD**

**PM MEMENTO E-AUCTION :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లభించిన కానుకల ఈ-వేలం ఈరోజు ప్రారంభమవుతుంది. నమామి గంగా నిధికి ఆర్థిక వనరులు సమకూర్చి బృహత్తర లక్ష్యంతో ప్రారంభించిన ఈ వేలం పాట ఆరో విడతలో ప్రజలు పాల్గొనాలని కేంద్ర సంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ కోరారు. 2019లో ఈ వేలం ప్రారంభమైంది. ప్రజలు తమకు ఇష్టమైన జ్ఞాపికలను ఈ వేలంలో సొంతం చేసుకోవచ్చు. వచ్చే నెల రెండో తేదీ వరకు ఆన్ లైన్ లో ఈ వేలం కొనసాగుతుంది. ఆసక్తి గలవారు WWW.PMMEMENTOS.GOV.IN ను సందర్శించి నమోదు చేసుకోవచ్చు. ఈ సంవత్సరం 600 వరకు జ్ఞాపికలు వేలంలో అందుబాటులో ఉంటాయి. **NSD**

**BJP - PM BIRTHDAY :** ఈరోజు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన సందర్భంగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా కొత్త ఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తారు. అలాగే ప్రధానమంత్రి జీవితం ఆధారంగా ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శన కూడా ప్రారంభమవుతుంది. **NSD**

**INDIA IRAN :** ఇరాన్ సుప్రీం నాయకుడు భారత మైనార్టీలకు సంబంధించి చేసిన వ్యాఖ్యలను మన దేశం గట్టిగా ఖండించింది. ఈ వ్యాఖ్యలు సత్యదూరమని, ఆమోద్యయోగ్యం కాదని విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఇతరుల మీద నిందారోపణలు చేసే ముందు ఇతర దేశాలు తమ లోటుపాట్లను తెలుసుకోవాలని మన దేశం సూచించింది. **NSD**

**WORLD SKILLS 2024 :** ఫ్రాన్స్ లోని లయాన్ లో జరిగిన 2024 ప్రపంచ నైపుణ్యాల పోటీల్లో మనదేశం 16 విశిష్ట పతకాలు, జ్ఞాపికలు అందుకుంది. ఈ జ్ఞాపికల్లో కేకుల రూపకల్పన, పరిశ్రమ 4.0, హోటల్ రిసెప్షన్, పునరుద్ధరించదగ్గ ఇంధనం విభాగాల్లో సాధించిన 4 కాంస్య పతకాలు ఉన్నాయి. ఈ బృందానికి కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రి జయంతి చౌదరి అభినందనలు తెలిపారు. దేశం గర్వించదగ్గ

అంకితభావం, గట్టి కృషిని ప్రదర్శించిన బృందాన్ని కొనియాడారు. భవిష్యత్ లో ఈ తరహా ప్రతిభకు ప్రభుత్వం మద్దతు కొనసాగిస్తుందన్నారు. విభిన్న నైపుణ్య ప్రదర్శనలో 70 దేశాల నుంచి 14 వందల మందికి పైగా పాల్గొన్నారు. **NSD**

**PM - ODISHA VISIT:** Prime Minister Narendra Modi will launch the Odisha government's flagship initiative Subhadra scheme in Bhubaneswar today. The Subhadra scheme is the largest women-centric initiative in the state, aimed at supporting over 1 crore women. Eligible beneficiaries between the ages of 21 and 60 will receive 50,000 rupees over a period of five years. Beneficiaries will be credited 10,000 rupees annually in two equal instalments through Aadhaar-linked, DBT-enabled bank accounts. During the launch event, Mr Modi will initiate the first fund transfer to over 10 lakh women beneficiaries. Prime Minister will also lay the foundation stone and dedicate to the nation Railway Projects worth more than 2,800 crore rupees. These Railway projects will enhance Railway infrastructure in Odisha and improve growth and connectivity in the region. He will also lay the foundation stone of National Highway Projects worth more than 1000 crore rupees. Mr Modi will also interact with the beneficiaries of Pradhan Mantri Awas Yojana - Urban. Odisha government has announced a holiday for all schools and colleges within the Bhubaneswar Municipal Corporation (BMC) area today.

**INDIA - COP9 BUREAU :** India will host the 2nd Formal Meeting of the COP9 Bureau and the 3rd Formal Meeting of the Fund Approval Committee under the UNESCO International Convention against Doping in Sport in New Delhi today. As Vice-Chairperson of the COP9 Bureau, India has taken the lead in organizing the two day high-level gatherings, which will bring together key decision-makers and dignitaries from across the world. Youth Affairs and Sports Ministry said, the meetings will serve as a vital platform for countries and international organizations to deliberate on key issues concerning anti-doping, the development of fair sports practices, and global collaboration in upholding the principles of integrity in sport. The meetings will see participation from distinguished delegates representing countries such as, France, Italy, Russia, Saudi Arabia, Barbados, Singapore, Netherland, Türkiye, UAE, and Zambia.

**J&K-AMIT SHAH :** Senior BJP leader and Home Minister, Amit Shah today said there were attempts to revive terrorism in Jammu and Kashmir, and added that it will be "buried to such a level" in the Union territory that it can never rise again. Addressing an election rally in support former minister Sunil Sharma at Padder-Nagseni in Kishtwar, he said that attempts are on to revive terrorism as the National Conference and Congress manifesto talks about releasing terrorists. Mr. Shah said the National Conference-Congress alliance will not be able to form government in J&K. He said the leaders of NC-Congress are saying that if they form the government they will restore Article 370. They will snatch reservation from Paharis and Gujjars and others, which was given by the BJP, he added. This was the Mr. Shah's second visit to the Jammu region within a fortnight. Earlier, during his two day visit to Jammu on September 6 and 7, he released BJP's manifesto for J&K Assembly elections and addressed a workers convention. Today is the last day for campaigning in 24 assembly constituencies, including 8 assembly seats of Kishtwar, Doda and Ramban, which goes to polls in the first phase on September 18.

**NAVAL COMMANDER CONFERENCE :** The second edition of Naval Commanders' Conference of 2024 will begin today in New Delhi. The Conference is the apex level biannual event facilitating deliberations on significant strategic, operational and administrative issues between the Naval

Commanders. The Defence Ministry said, the four day conference will commence with the inaugural address by the Chief of Naval Staff. He will review major operational, Logistic, Training and Administrative activities pursued by the Indian Navy over the last six months and deliberate upon key milestones to be crossed to safeguard maritime interests. The conference, which will be held against the backdrop of evolving geo-political and geo-strategic dynamics, regional challenges and complexity in maritime security situations in West Asia, will play a crucial role in shaping the future course of the Indian Navy. During the Conference, Raksha Mantri Rajnath Singh is likely to address the Naval Commanders on Thursday on matters pertaining to national security and national expectations. The Chief of Defence Staff along with the Chiefs of Indian Army and Indian Air Force will engage with Naval Commanders to foster collaborations amongst the three Services. The Ministry said, Indian Navy has responded with strength and resolve against emerging threats of drones and missiles affecting safety of trade, demonstrating its capability as Preferred Security Responder in the Indian Ocean Region. During the conference, the Commanders will also review the ongoing Naval projects to enhance indigenisation through Make in India in consonance with the vision of complete Aatmanirbharta by 2047.

**WB - DOCTORS PROTEST :** West Bengal Chief Minister Mamata Banerjee has said that the state government has accepted three out of four demands of the protesting junior doctors. Addressing the media after meeting the junior doctors at her residence at Kalighat last night, Ms. Banerjee said, in view of their demand, Kolkata police commissioner Vineet Goyal will be removed. She said, the changes in the police force will be made effective through a notification this afternoon. She said, DC North is also being transferred and Director, Medical Education DME and Director, Health Services DHS are also being removed. Ms. Banerjee said, one demand is already in sub-judice status. The Chief Minister urged the junior doctors to join their duty. Junior doctors in Kolkata are holding protests over a rape-murder case, demanding justice. After returning to their dharna-manch, the protesting doctors said, these decisions reflect a victory of their movement. However, they said, the sit-in protest and cease-work will continue till the assurances are implemented into a reality.

**PM MEMENTO E-AUCTION :** An e-auction of gifts received by Prime Minister Narendra Modi will begin today. Union Culture Minister Gajendra Singh Shekhawat urged people to participate in the e-auction as it will serve a noble purpose, contributing to the Namami Gange Fund. He said this year marks the sixth installment of the auction. It was initially launched in 2019. People can bid for their favorite memento from today. The online auction will continue till the 2nd of October. Individuals who are interested in taking part in the process can register and participate through the official website, https://pmmementos.gov.in. Mr Shekhawat said, this year, nearly six hundred mementos are exhibited for auction, which include distinguished artworks, meticulously crafted temple models, Hindu deities, and the shoes of Paralympians. The Minister said that the country will be celebrating Seva Pakhwara from today till 2nd October. On the occasion, programs like Kala Karma, Jana Shakti exhibition, and Thematic Art Workshop for school and college students' will be organized.

**BJP - PM BIRTHDAY :** On the occasion of the birthday of Prime Minister Narendra Modi, BJP National President Jagat Prakash Nadda will inaugurate a blood donation camp under Seva Pakhwada at the party headquarters in New Delhi today. Mr Nadda will also inaugurate an exhibition based on the life of the Prime Minister.

**INDIA IRAN :** New Delhi has strongly deplored the comments made regarding minorities in India by the Supreme Leader of Iran. In a statement, Ministry of External Affairs said, these are misinformed

and unacceptable. The Ministry advised countries commenting on minorities to look at their own record before making any observations about others.

**WORLD SKILLS 2024 :** India has won 16 medals and Medallions of Excellence at World Skills 2024 in Lyon, France. The accolades include four Bronze in Patisserie and Confectionery, Industry 4.0, Hotel Reception and Renewable Energy. In addition to that the Indian delegation earned 12 medallions of Excellence, a testament to their exceptional skills and consistent performance across various trades. Congratulating the contingent, Skill Development and Entrepreneurship Minister, Jayant Chaudhury said that their dedication and hard work has made the nation proud and the government will continue to support and nurture talent, enabling more young Indians to excel on global platforms.The event saw more than 1400 participants from over 70 countries competing in diverse skill categories.

**INDIA WATER WEEK:** The 8th India Water Week 2024 will start from Today in New Delhi. President Droupadi Murmu will inaugurate the event at Bharat Mandapam. During the four day event, around four thousand delegates including two hundred foreign delegates from 40 countries will participate. More than one hundred exhibitors and startups will showcase their ideas in the water sector during the exhibition. Addressing a curtain raiser Press conference in New Delhi, Secretary, Ministry of Jal Shakti, Debashree Mukherjee said, good water management will accelerate the economic growth of the country. She said, the event will serve as a global platform to elicit ideas and opinions from global level decision-makers, researchers, experts, innovators and stakeholders in the field of water resources from across the world. Ms Mukherjee said, the theme of this event is - Partnership and cooperation for inclusive water development and management. The Ministry of Panchayati Raj will participate as a Partner Ministry during the 8th India Water Week. In a statement, the Ministry said, the event will showcase the best practices in water management from Gram Panchayats across the country starting from water conservation, rainwater harvesting, groundwater recharge, water distribution and rationing in water distribution.